



RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 02 శనివారం సంపుటి : 27 సంచిక : 265

## సీనియర్ జర్నలిస్టు నూరుద్దీన్ ను
# సత్కరించిన మంత్రి సురేష్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శవంతంగా నిలిచిన సీనియర్ జర్నలిస్టు నూరుద్దీన్ ను పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారం చేశారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు, మండలజర్నలిస్టుల సమక్షంలో మంత్రి సురేష్ ఆయనకు 2లో

## వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పని చేద్దాం

- కందుల



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుండి టిడిపి విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని తద్వారా రాష్ట్రంలో మరోసారి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చూడాలని మార్కాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం కొనకనమిట్ల మండలం లోని మునగపాడు , వద్దిమడుగు గ్రామ పంచాయతీ లో 2లో

## ముఖ్య నాయకులతో
# దామచర్ల సమావేశం



అగ్ని న్యూస్, ఒంగోలు: నియోజకవర్గంలోని ఒంగోలు నగర డివిజన్ కమిటీ,మండల, గ్రామ కమిటీ అధ్యక్షులతో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దామచర్ల జనార్ధన్ శుక్రవారం సమావేశం నిర్వహించారు.టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమైక్య ఆయన మాట్లాడుతూ, వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం పార్టీని వార్డు స్థాయి నుండి పటిష్ట పరచాలని సూచించారు. పార్టీ ని వీడి పోయిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకోవడం, 2లో

## మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జంకె



అగ్ని న్యూస్, ఒంగోలు: మాజీ ఎంపీ,స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి 28వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం ఒంగోలు లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పాల్గొని సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. 2లో

## సీనియర్ జర్నలిస్టు నూరుద్దీన్ ను సత్కరించిన మంత్రి సురేష్

సత్కారం చేశారు. నాలుగు దశాబ్దాలుగా జర్నలిస్టుగా బాధ్యతలు నిర్వహించడం,ముఖ్యంగా పలువురికి ఆదర్శవంతంగా నిలవడం ఆయనకు మాత్రమే సాధ్యమైంది అన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆయనతో పాటు పెద్దారవీడు జడ్పీటీసీ చలమారెడ్డి, యర్రగొండపాలెం ఎంపీపీ కిరణ్ గౌడ్,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ముఖ్య నాయకులతో దామచర్ల సమావేశం

అధికార పార్టీ ఆగడాలను, తప్పిదాలను ఎండ కడుతూ కార్యక్రమాలు నిర్వహించడం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపికి విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఒంగోలు నుండి టిడిపి జెండాను ఎగురవేసేందుకు మనందరం కలిసికట్టుగా పని చేయాలని దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఒంగోలు నగరం, ఒంగోలు,కొత్త పట్నం మండలాల నుంచి పలు గ్రామాల కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జంకె

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డితో కలిసి సుబ్బరామిరెడ్డి కి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డివైద్యశాల ఎండీ డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పని చేద్దాం

తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారెంటీ, బాట్ రిజిస్ట్రేషన్, రాబోయే ఎన్నికల్లో అనుసరించవలసిన వ్యూహం గురించి నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు,తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు,బూత్ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం



అగ్ని న్యూస్,పొదిలి: పట్టణంలోని శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దేవస్థానంలో పొదిలి ఆర్ ఐ కిలారి సుబ్బారావు ఆధ్వర్యంలో సకల మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొదిలి తహసీల్దార్ సి హెచ్ అశోక్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం తహసీల్దార్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురు స్వామి గొలమారి చెన్నారెడ్డి, సకల మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## ఏబీవీపీ 69వ జాతీయ మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ



అగ్ని న్యూస్, ఒంగోలు: డిసెంబర్ 7 నుండి 10 తేదీ వరకు ఢిల్లీ లో జరుగనున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభల గోడ పత్రికను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబు శుక్ర వారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గాజులపల్లి అంకిరెడ్డి మాట్లాడుతూ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ 69వ జాతీయ మహాసభలు దేశ రాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి దేశం నలుమూల నుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థి పరిషత్తు అనేక రకాల సంస్కరణ దిశగా వెళ్లిందని,మారుతున్నటు వంటి టెక్నాలజీ అనుగుణంగా విద్యార్థి పరిషత్ అనేక రకాలైనటువంటి ఆయామాలు కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని అన్నారు. ఈ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, శామ్యూల్, ఆదిల్, సాల్మన్, బబ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో ఎయిడ్స్ ను అంతం చేయవచ్చు

- డాక్టర్ సుబ్బారెడ్డి




అగ్ని న్యూస్, మార్కాపురం: హెచ్ఐవి ఎయిడ్స్ అంటురోగం కాదని, ముందస్తు జాగ్రత్తలతో ఎయిడ్స్ వ్యాధిని అంతం చేయవచ్చునని మార్కాపురం జిల్లా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హాండ్స్ ఆఫ్ కంఫాషన్ (హెచ్.ఓ.సి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో నుండి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీ కంభం బస్టాండ్ సెంటర్ మీదుగా జిల్లా ప్రభుత్వ వైద్యశాల వరకు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఏ పి హెచ్ఐవి ,ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ (హెచ్.ఓ.సి.) ప్రాజెక్ట్ మేనేజర్ ఐజక్ బాబు మాట్లాడుతూ హెచ్.ఐ.వి., ఎస్.టి.ఐ. సోకకుండా ముందు జాగ్రత్త చర్యలతో పాటు బాధితులకు అండగా నిలబడుతూ తగ్గించే మార్గాలను చూపిస్తూ జిల్లాలో 7 మండలాలలో తమ సంస్థ ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటి బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ ఎస్.సుబ్బారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, రోగులతో కలిసి జీవించిన, కలిసి బ్రతికిన, కలిసి భోజనం చేసిన ఈ వ్యాధి సోకదని, ముందస్తు చర్యలు జాగ్రత్తలు ఈ వ్యాధి అంటకుండా కాపాడుకోగలమని అన్నారు. అనంతరం జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్ల పంపిణీ అనంతరం ఆవరణ యందు హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యాండ్సఫ్ కంఫాషన్ సిబ్బంది పూర్ణకంటి తిరుమలయ్యతో పాటు ఏ.ఆర్.టి. సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, పోతురాజు,,కోర్టు సిబ్బంది వలినాథ్, హాండ్స్ ఆఫ్ కంపాషన్ సిబ్బంది మరియు ఎయిడ్స్ బాధితులు పురప్రజలు పాల్గొన్నారు.



## భీమా మట్టి ఖర్చుల నగదు అందజేత

అగ్ని న్యూస్, కంభం: గ్రామ పంచాయతీ లోని కంభం-1 సచివాలయం పరిధిలో శుక్రవారం సహజ మరణం చెందిన దొంత రంగ లక్ష్మమ్మ కు వైయస్సార్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చుల నిమిత్తం 10,000 రూపాయలను కంభం గ్రామ పంచాయతీ సర్పంచ్ పల్నాటి బోడయ్య , ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసీం, ఎంపీటీసి ఇవ ఝడి నాగరాజు చేతుల మీదుగా వారి నామిని దొంత వెంకట నాగ రవీంద్రకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి బ్రహ్మయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ సయ్యద్ రహంతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు నిత్యావసర సరుకులు పంపిణీ




అగ్ని న్యూస్, పొదిలి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్భంగా పొదిలి లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాదాపు పది మంది చిన్నారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.మానవత సంస్థ అధ్యక్షుడు కళ్ళం సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షుడు బండి అశోక్,వైస్ చైర్మన్ షేక్ నూర్జహాన్ జాయింట్ సెక్రటరీ భూమా సుమంత్,డైరెక్టర్లు కాటూరి పెదబాబు,ఎక్కలి శేషగిరి,షేక్ యస్థని రోటీ,షేక్ బాజీకరిముళ్ళ,యెద్దు నగేష్,వైద్య సిబ్బంది,డాక్టర్ బసంతి,శ్రావణ్,హనుమంతు,కుమారి,ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## మార్కాపురం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, రైతులను ఆదుకోవాలని, వ్యవసాయ కార్మికుల కు ఉపాధి కల్పించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ప్రజా సంఘాల ఆఫీసులో రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం నాయకులు ఏరువ పాపిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గుమ్మబాలనాగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు జిల్లాలలో కరువు మండలాలలో మన ప్రాంతం ఒక మండలంలో కూడా లేకపోవడం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసినట్లే అని అన్నారు.అందువలన ఈనెల 5న మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన అర కోర వర్షాలకు వేసిన పంటలు ఎండిపోతున్నాయని వ్యవసాయ కార్మికులు వలసలు పోయే పరిస్థితి వచ్చింది అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారులు త్రాగడానికి నీరు లేక వేయడానికి మేత లేక వలస బాట పెట్టారని రైతుల పంటను పరిశీలించి కరువు మండలంగా ప్రకటించాలని 5 న సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రేపని తిరుపతయ్య, కోలగట్ల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే

# జగనన్న ప్రభుత్వం ఉద్దేశం



అగ్ని న్యూస్, కంభం:అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే జగనన్న ప్రభుత్వం ఉద్దేశమని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మండల అధ్యక్షుడు కొండా రఘునాథ రెడ్డి,ఈఓఆర్డి రామాంజనేయులు తెలిపారు మండలంలోని మోక్షగుండం గ్రామంలో వై ఏ పి నీడ్స్ జగన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోక్షగుండం సచివాలయ పరిధిలో ఈ నాలుగు సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు 32 కోట్ల 20 లక్షల 37 వేల 191 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా మధ్య, దిగువత రగతి కుటుంబాల బాల బాలికలు ఉన్నత చదువులు చదవాలన్న వైద్యశాలలో నిరంతరం పనిచేయాలన్న మరలా మనం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలన్నారు. అనంతరం వార్డ్ మెంబర్ ఆవుల కోటేశ్వర్ రెడ్డి డిస్ప్లే బోర్డు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పులూరి నారాయణరెడ్డి, బొల్లా శివారెడ్డి, ఆవుల చిన్న కోటారెడ్డి, ఏ రవిశంకర్ రెడ్డి, తాళ్ల రంగారెడ్డి, చిలకల నడిపి వెంకటరెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ సచివాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# హెల్త్ సూపర్ వైజర్ మృతి



అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని ఉప్పలపాడు పి. హెచ్.సి పరిధిలో హెల్త్ సూపర్ వైజర్ గా పనిచేస్తున్న నారు శ్రీనివాసరెడ్డి గుండె పోటుతో మరణించారు. శుక్రవారం ఉదయం ఆయన ఎయిడ్స్ ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం అలసటగా ఉందని ప్రభుత్వ వైద్యశాలలో కొద్ది సేపు సేద తీరాక, ప్రాథమిక చికిత్స చేస్తున్న తరుణంలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.పట్టణంలో మంచి మనిషిగా పేరొందిన శ్రీనివాసరెడ్డి మృతి పట్ల పలువురు అధికారులు, వైద్య సిబ్బంది ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు.




# జగనన్న పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు

### - ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య

అగ్ని న్యూస్, పెద్దారవీడు:రాష్ట్రంలో దళారులు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారు లకు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య అన్నారు. మండలంలోని తోకపల్లి గ్రామ సచివాలయం పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జగనన్న పాలనలో పేదల జీవితాలు బాగుపడుతున్నాయని చెప్పారు. తాము గ్రామాలకు వస్తుంటే స్థానిక ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రజలు జగనన్నకు అండగా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు కేవలం తమ అనుకూల మీడియా, సోషల్ మీడియాలో మాత్రమే కనిపిస్తుంటారని, వైసీపీ నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తూ గడప గడపకు ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏరువ చలమారెడ్డి,మండల కన్వీనర్ కృష్ణారెడ్డి,సర్పంచ్ జిల్లెల మల్లీశ్వరి,ఎంపీటీసీ ఉప్పలపాటి భాగ్య రేఖ,మండల సోషల్ మీడియా కన్వీనర్ శొంఠి నాగార్జున రెడ్డి,వైసీపీ నాయకులు రామచంద్ర యాదవ్,మేకల కాశయ్య,ఉప్పలపాటి దానం,ఉప్పలపాటి శ్యామ్ బాబు,నరాల వెంకట నారాయణ,వల్లెల ఈశ్వర్ రెడ్డి, జిలెల్ల గాలి రెడ్డి, తాళ్లూరి సాయి కృష్ణ,చేతుల నరసింహరావు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



### - సబ్ కలెక్టర్ సేదు మాధవన్

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం డివిజన్లోని అన్ని ప్రాంతాల్లో జగనన్న కాలనీల గృహ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ సేదు మాధవన్ సూచించారు. శుక్రవారం మెగా కంప్లీషన్ డ్రైవ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ డ్రైవ్ శుక్రవారం నుంచి ప్రారంభించారని, జనవరి 31వరకు ఇది కొనసాగుతుంది అన్నారు. మండల స్థాయి అధికారులు ప్రతిరోజూ ఇళ్లను సందర్శించడం ద్వారా లబ్ధిదారులను ప్రోత్సహించేందుకు, డ్రైవ్‌ను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్ల వ్యక్తిగత ప్రమేయం గురించి జాగ్రత్త వహించాలి అని నొక్కి చెప్పారు. ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రుణాల పంపిణీని చురుగ్గా అందించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఆర్సీ,బియల్,యల్ యల్ గృహాలు 100 శాతం పూర్తి చేయడానికి ప్రత్యేక అవగాహన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి రోడ్ మ్యాప్‌ను రూపొందించామన్నారు. ఏదైనా స్టాక్ సమస్యలు, లేబర్ సమస్యలు, ఇతర సమస్యలు ఏవైనా జాప్యం చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో తెలియజేయాలని ఈఎ లకు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ పవన్ కుమార్ ,డీఎల్‌డీవో సాయికుమార్, ఎంపీడీఓ చందన పాల్గొన్నారు.

# నేడు.. రేపు ఓటర్ల జాబితా సవరణ




అగ్ని న్యూస్,మార్కాపురం:నేడు, రేపు ఓటర్ల జాబితా సవరణ కు అవకాశం ఉంది అని తహశీల్దార్ మంజునాథ రెడ్డి తెలిపారు.ఎలక్షన్ కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు ఓటర్ జాబితా మార్పులు, చేర్పులు లకు ప్రతి పోలింగ్ స్టేషన్ నందు బియల్ఓ లు హాజరుకావాలని సూచించారు. ఓటు నమోదుచేసుకొని యువత కొత్త ఓటు కోరకు ఫామ్ - 6 ధరఖాస్తు, తొలగింపునకు ఫామ్ -7, కరెక్షన్, షిఫ్టింగ్ కోరకు ఫామ్ -8 ధరఖాస్తు చేసుకోవలసినదిగా ఆయన తెలియజేశారు.

# బాలలు ఆరోగ్యం మనందరి బాధ్యత

**- శ్రీశైల దేవస్థానం దర్మకర్త డా. కనకదుర్గ**




అగ్ని న్యూస్, మార్కాపురం: బాలలు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని శ్రీశైలం దేవస్థానం ధర్మకర్త డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వికాస తరంగిణి ఏర్పాటు చేసిన స్వర్ణామృత ప్రాసనం ఇమ్యూనిటీ ఆయుర్వేద మందులను ఆమె చిన్నారులకు అందించారు.వికాస తరంగిణి మార్కాపురం శాఖ కోఆర్డినేటర్ గొళ్ళ వరలక్ష్మి అధ్యక్షతన శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ అందించిన స్వర్ణామృత ప్రాసన ఆయుర్వేద మందులను చిన్నారులకు అందించేకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ హాజరై బాల బాలికలకు స్వర్ణామృత ప్రాసనఆయుర్వేద మందులను అందించారు. పుట్టిన ఆరు నెలల నుండి16 సంవత్సరాల పిల్లలకు ఈ మందులు అందించడం వలన ఇమ్యూనిటీ పెరిగి పిల్లలను ఉత్సాహం నెలకొంటుందని, ప్రతి నెల శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు ఈ ఆయుర్వేద మందులను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోసమన్వయ గోష్టి కార్యకర్తలు మోదాల రత్నమ్మ, పాదర్తి మల్లికా, సూర్య ఉమాదేవి, కొల్లి విజయలక్ష్మి, కసెట్టి సునీత, తదితరులు పాల్గొన్నారు..




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: స్థానిక వాసవి విద్యానికేతన్ లో ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రపంచంలో ఎంతమందో ప్రజలకు వచ్చిన ఎయిడ్స్ వ్యాధికి మాత్రం ఇంకా మందులు కనుగొనకపోవడం బాధాకరమని డైరెక్టర్ ప్రిన్సిపాల్ కే రంగయ్య తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి సహృదయంతో సహాయ పడాలని తెలిపారు. హెచ్ఐవి వైరస్ పెరుగుదలను అడ్డుకునేందుకు మాత్రమే మందులు ఉన్నాయని  నివారణకు లేవని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై అందరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎయిడ్స్ సింబల్ ఆకృతిని ప్రదర్శించారు.

# రహదారి భద్రత పై అవగాహన అవసరం



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం రవాణా శాఖ తనిఖీ కేంద్రంలో రవాణా శాఖ తరపున వాహన డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి  అమర్ నాయక్ మాట్లాడుతూ డిసెంబర్ నెల నుండి జనవరి నెల  వరకు మంచు ప్రభావం ఎక్కువ ఉంటుంది కాబట్టి వాహనం  నడుపు  వారు  మంచు ప్రభావం ఎక్కువ ఉన్న సమయంలో నిదానంగా వాహనాలను నడపాలని, ఆ సమయంలో ఫాగ్ లైట్స్, సిగ్నల్ లైటు వేసుకోవాలని లేదా మంచు ఎక్కువగా ఉన్న సమయంలో ఎక్కడైనా తమ వాహనాన్ని ఆపి మంచు తగ్గిన తర్వాత మాత్రమే తమ ప్రయాణాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు . ప్రతి ఒక్క వాహన చోదకుడు నిదానంగా,మద్యం ,మత్తు పదార్థాలు సేవించ కుండా వాహనాలు నడపాలని తెలిపారు. మోటార్ సైకిళ్ళు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ వాహన కండిషన్ సరిచూసుకొని తమ ప్రయాణాన్ని కొనసాగించాలని సూచించినారు.  బస్సు డ్రైవర్లు  ప్రయాణికులను ఉత్తమ గమ్య స్థానాన్ని క్షేమంగా  చేర్చాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ గమ్య స్థానాన్ని చేరాలని విజ్ఞప్తి చేసినారు. ఎం వి ఐ  మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన చోదకులు అతివేగంగా వాహనం నడప రాదని ,  వాహనం యొక్క రికార్డ్లు సక్రమంగా ఉన్నాయా లేదా అని సరిచూసుకోవాలని, ఓవర్ లోడింగ్ చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహన డ్రైవర్లు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు



## సేవల్లో ఆర్టీసి కార్గో ముందుంటుంది





అగ్ని న్యూస్,పొదిలి: వినియోగదారులకు నమ్మకమైన సేవలు అందజేయడంలో ఆర్టీసి కార్గో ముందుంటుందని డి.ఎం సుందర్ రావు తెలిపారు. ఆర్టీసి కార్గోలో సరుకు బుక్ చేసినవారికి బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన అన్నారు.ఆర్టీసి కార్గో సర్వీసు నందు అక్టోబర్ 26 నుండి నవంబర్ 25 వరకు సరుకు బుక్ చేసిన వినియోగదారులకు లక్కి డిప్ ద్వారా ముగ్గురికి బహుమతులు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రయాణికుల సమక్షంలో లక్కిడిప్ ద్వారా ముగ్గురిని సెలెక్ట్ చేసి వారికి ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు.

## ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు సహకారం అందించాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు: ఎయిడ్స వ్యాధిగ్రస్తులకు సహకారం అందించాలని, వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందని డాక్టర్.యస్.కె.మహబూబ్ తెలిపారు.పట్టణంలోని కోటగడ్డవీధి నందు గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు  మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్  డే  సందర్భంగా ప్యానల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధమైన రోగనిరోధకశక్తిని క్షీణింపచేయటం ద్వారా వచ్చే సమయానుకూల వ్యాధుల లక్షణాల సముదాయాన్నే ఎయిడ్స్ అనవచ్చని తెలిపారు.ఈ వైరస్ స్వలింగ సంపర్కం ద్వారా, వ్యభిచారం ద్వారా, ఎయిడ్స్ రోగులు వాడిన టూత్ బ్రష్ ల ద్వారా,రేజర్లు మరొకరు వాడటం ద్వారా వస్తుందని తెలిపారు. ఎలీసా పరిక్ష ద్వారా  వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు. ఈ వ్యాధికి అన్ని రకాల మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. యు.ఉమామహేశ్వరి,డాక్టర్. జుబేద్,ప్యానల్ న్యాయ వాదులు కె.రవిప్రకాష్ బాబు, సి.హెచ్.పోలయ్య, ఎం.పిచ్చయ్య యాదవ్, న్యాయ వాది వి.వి.ఎన్. సుధీర్ కుమార్, పార లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth





## జాగ్రత్తలతో ఎయిడ్స్ ను తరిమికొట్టొచ్చు

అగ్ని న్యూస్, తర్లుపాడు:ఎయిడ్స్ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తలు వహిస్తే ఎయిడ్స్ ను తరిమి కొట్టవచ్చని హెచ్ యం మౌలాలి అన్నారు. లింగారెడ్డి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మౌలాలి విద్యార్థులతో రెడ్ రిబ్బన్లతో సింబల్స్ చిత్రాలను ఏర్పాటు చేసి, నినాదాలతో గ్రామవీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ప్రపంచ ఎయిడ్స్ డే పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చాలామంది అవగాహన లోపం, నిర్లక్ష్యం చేసి ఎయిడ్స్ బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇలాంటి మహమ్మారి వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ప్రపంచ ఎయిడ్స్ డే పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారువిద్యార్థి దశ నుండే ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్షావలి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిసియస్ వ్యాస రచన పోటీల్లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్,మార్కాపురం :ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టిసియస్ వారు స్థానిక శ్రీ వివేకానంద విద్యాపీఠం లో "కాలుష్యాన్ని తగ్గించడానికి నువ్వు అలవరచుకునే 5 అలవాట్లు " అనే అంశం మీద వ్యాస రచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలోసీనియర్ విభాగంలోమొదటి బహుమతి ఎ.జోష్ణవి దుర్గా,ద్వితీయ బహుమతి యల్..భవ్యశ్రీ ,తృతీయ బహుమతి డి..ఖుషిత ,జూనియర్ విభాగంలోమొదటి బహుమతి జీ..రేష్మిత ద్వితీయ బహుమతి డి..నాగూర్ బీ ,తృతీయ బహుమతి వై.సుజనా లు కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.కె.తాజుద్దీన్ తెలిపారు.బహుమతులు పొందిన వారికి పాఠశాల అధ్యక్షుడు సముద్రాల కోటేశ్వర రావు, పాఠశాల సెక్రటరీ దేవిశెట్టిచంద్రశేఖర్,పాఠశాల కోశాధికారి బొంతల వెంకట సుధాకర్ లు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)